www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) :21 సంచిక (Issue) : 284 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | శ్రీకాకుళం 1

Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

మద్యం షాపులకు 5,237 దరఖాస్తులు

- చివరి రోజు 1,019 దాఖలు
- 14న లాటరీ ద్వారా ఎంపిక

విజయనగరం క్రైం, అక్టోబరు 11: జిల్లాలో ప్రైవేట్ మద్యం షాపుల ఏర్పాటుకు చివరి రోజు శుక్రవారం భారీగా దరఖాస్తులు వచ్చాయి. సాయంత్రం నాటికి 1,019 దరఖాస్తులు దాఖలు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 153 మద్యం దుకాణాలకు మొత్తం 5,237 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు రుసుం రూ.2 లక్షలు నాన్ రిఫండ్‌బుల్ అయినప్పటికీ ఎవరూ వెనక్కి తగ్గలేదు. పోటాపోటీగా దరఖాస్తులు చేశారు. విజయనగరం జిల్లా నుంచే సుమారు రూ.104 కోట్ల 74 లక్షల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది.

ఈ నెల 14న లాటరీ పద్ధతి ద్వారా షాపులు కేటాయించనున్నారు. షాపుల దరఖాస్తుల్లో ఎటువంటి రాజకీయ ప్రలోభాలు, సిండికేట్ జరగలేదని జిల్లా ఎక్సైజ్, ప్రోహిబిషన్ సూప రింటెండెంట్ శ్రీనాథుడు స్పష్టం చేశారు. సిండికేట్ అయిఉంటే ఇంత భారీ ఎత్తున దరఖాస్తులు వచ్చేవికావని అన్నారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న విజయనగరం మార్కెట్

దసరా శోభ

- పూజా సామగ్రి కొనుగోలు చేసిన ప్రజలు
- కిటకిటలాడిన మార్కెట్లు



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న దృశ్యం

(విజయనగరం రూరల్)

జిల్లాలోని మార్కెట్లు దసరా శోభను సంతరించుకున్నాయి. పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో శుక్రవారం కిటకిటలాడాయి. శనివారం విజయదశమి కావడంతో ముందురోజే మార్కెట్‌ను పూర్తి చేశారు. దీంతో విజయ నగరం, బొబ్బిలి, ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి, నెల్లిమర్ల, గంట్యాడ, తదితర మండలాల్లోని మార్కెట్లు కళకళలాడాయి. స్వీట్లు, అటుకులు, బెల్లం, పసుపు, కుంకుమ, సింధూరం, నిమ్మకాయలు, పూలు అధిక సంఖ్యలో అమ్ముడయ్యాయి. కొబ్బరికాయ ధర అమాంతం పెరిగింది. చిన్న కొబ్బరికాయ రూ.30, మధ్యరకం రూ.40, పెద్దది రూ.50 పలికింది. అదే విధంగా స్వీట్లు, పువ్వుల ధరలు కూడా పెరిగాయి. విజయనగరం చినమార్కెట్, పెద్దమార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, గంటస్తంభం రోడ్డు, కన్యకా పరమేశ్వరీ రోడ్డు, రింగురోడ్డు రైతు బజారు, ఆర్ అండ్ బీ రైతుబజారుతో పాటు, కంటోన్మెంట్ గూడ్‌షెడ్, వీటి అగ్రహారం జంక్షన్ ప్రాంతాల్లోని మార్కెట్లు కిటకిటలాడాయి. దసరా వ్యాపారం బాగా జరగడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రాచరికం ఉట్టిపడేలా..

- బొబ్బిలి కోటలో ఘనంగా ఆయుధ పూజ

బొబ్బిలి/బొబ్బిలి రూరల్: దసరా ఉత్సవాల్లో భాగంగా బొబ్బిలి కోటలో శుక్ర వారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజవంశీయులైన మాజీ మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణరంగారావు, ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీ నాయన), సుజయ్‌నాయన అల్లుడు తాండ్ర వినీత్ రాచరికం ఉట్టిపడేలా నాటి రాజుల మాదిరిగా వజ్ర వైఢూర్యాలతో కూడిన తల పాగాలు, ఆభరణాలు, దుస్తులు, ధరించి ప్రధాన కోట నుంచి దర్బార్ మహల్‌కు చేరుకున్నారు. వారి వెంట కోటలో విధులు నిర్వర్తించే ఉద్యోగు లంతా పరివారంగా ప్రత్యేక అలంకరణలతో ఊరేగింపుగా వచ్చారు. కోట దర్బార్ మహల్‌లో స్వర్ణ సింహాసనంపై దివంగత బొబ్బిలి రాజా, నాటి మద్రాసు ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు (బొబ్బిలి రాజవంశంలో ఆఖరి పట్టాభిషిక్తులు) చిత్రపటాన్ని, వెండి సింహాసనంపై ఆయన తనయుడైన మాజీ ఎంపీ ఆర్‌వీజీకే రంగారావు (బేబీనాయన తండ్రి) చిత్రపటాలను ఉంచి ఆస్థాన వేద పండితులతో ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే, చారిత్రాత్మకమైన బొబ్బిలి యుద్ధంలో నాటి రాజులతో పాటు, బొబ్బిలి వీరునిగా పేరుగాంచిన తాండ్ర పాపారాయుడు, సైన్యం వినియోగించిన ఆయుధాలు (తుపాకులు, కత్తులు, డాళ్ల)కు పూజలు చేశారు. ఈ ఆయుధ పూజను ప్రజలు తిలకించారు. కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బి.విజయచంద్ర, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ కె.సతీష్‌కుమార్, ఎస్ఐ భాస్కర రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బొబ్బిలి యుద్ధంలో వినియోగించిన తుపాకులు, కత్తులు, డాళ్లకు హారతి ఇస్తున్న దృశ్యం



స్వర్ణ సింహాసనం వద్ద పూజలు చేస్తున్న సుజయ్‌కృష్ణరంగారావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీనాయన), తాండ్ర వినీత్

డ్వాక్రా ఉత్పత్తులతో మహిళల ఆర్థికాభివృద్ధి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రారంభం

విజయనగరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని తగ్గించి, మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు దోహద పడతాయని సెర్ప్, ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం ఉత్సవాల సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలాజీ కూడలి సమీప మాన్సాస్ గ్రౌండ్‌లో అఖిల భారత డ్వాక్రా బజార్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. 254 స్టాళ్లు ఉన్న ఈ బజార్‌ను కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజయనగరం జిల్లా ఖ్యాతిని చాటిచెప్పేలా విజయనగరం ఉత్సవాలు, పైడి తల్లి సిరిమానోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు నిత్యం నిర్వహించేందుకు అమరావతిలో పది ఎకరాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు. పైడితల్లి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. గత ఐదేళ్ల దుష్ట పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని మండిపడ్డారు. మైసూరు ఉత్సవాల తరహాలో పైడితల్లి సిరిమానోత్సవాన్ని నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్, జేసీ సేతు మాధవన్, నాబార్డు సీజీఎం కేవీఎస్ ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ ఎ.కళ్యాణచక్రవర్తి, జడ్పీ సీఈవో సత్యనారాయణ, సీపీవో మురళి, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏటికొప్పాక కళాకారులు తయారు చేసిన బొమ్మ కొనుగోలు చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సంప్రదాయ బద్ధంగా సిరిమానోత్సవం

- కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ అంబేడ్కర్

కలెక్టరేట్, అక్టోబరు 11: పైడితల్లి సిరిమానోత్సవాన్ని సంప్రదాయ బద్ధంగా, భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా నిర్వహించాలని కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో అధికారుల నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిమానోత్సవాన్ని 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కచ్చితంగా ప్రారంభించి సాయంత్రం 5 గంటలకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. అటవీ శాఖ అధికారులు, ఆర్డీవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలన్నారు. తొక్కిసలాట జరగకుండా చూడాలన్నారు. వీఐపీలు వచ్చే సమయంలో సాధారణ భక్తుల క్యూలైన్లను నిలుపుదల చేయవద్దన్నారు. అందరికీ త్వరగా దర్శనం అయ్యేలా చూడాలని తెలిపారు. అమ్మవారి ప్రసాదాలు అందరికీ సరిపడేలా తయారు చేయాలని, వీటిని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ సేతు మాధవన్, డీఆర్వో అనిత, ఆర్డీవో కీర్తి పాల్గొన్నారు.

మామయ్యా అని పిలుస్తుండగానే..

- వ్యాన్ వెనుకవైపు నుంచి ఢీకొని చిన్నారి మృతి
- రెప్పపాటులో ఘోరం.. పాలవలసలో విషాదం

గుర్ల, అక్టోబరు 11: దసరా సెలవుల కోసం ఆ చిన్నారి తన తాతగారింటికి వచ్చాడు. పిల్లలతో కలసి కల్లంలో సరదాగా ఆడుకుంటున్నాడు. ఇంతలో అటు వైపుగా వచ్చిన వ్యాన్‌లో తన మేనమామ ఉండడాన్ని చూశాడు. మామయ్యా అంటూ కేకలు వేస్తూ వాహనం వెనుక పరుగులు తీశాడు. ఇది గమనించని డ్రైవర్ వాహనాన్ని కళ్లంలో పార్కింగ్ చేసేందుకు రివర్స్ చేశాడు. అంతే రెప్పపాటులో ఘోరం జరిగిపోయింది. వాహనం వెనుక భాగం ఢీకొని ఆ చిన్నారి మృతి చెందాడు. ఈ ఘటన గుర్ల మండలం పాలవలసలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చింతల ఈశ్వరి, రాముకు ఆరేళ్ల కిందట వివాహమైంది. వీరు విశాఖపట్నంలోని సీతంపేటలో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు చింతల షణ్ముఖ (5) దసరా సెలవుల నిమిత్తం తన తాతగారి గ్రామం పాలవలస వచ్చాడు. అదే గ్రామంలోని గుమ్మిడి చిన్నయ్య కళ్లం వద్ద నలుగురు పిల్లలతో కలసి ఆడుకుంటున్నాడు. అయితే, దసరా పూజ నిమిత్తం ఓ డ్రైవర్ తన వ్యాన్‌ను శుభ్రం చేసి కల్లంలో పెట్టేందుకు వచ్చాడు. ఈ వ్యాన్‌లో డ్రైవర్ పక్కన షణ్ముఖ మేనమామ కూడా ఉన్నాడు. మేనమామను చూసిన షణ్ముఖ.. మామయ్యా అంటూ కేకలు వేస్తూ వాహనం వెనుక వెళ్లాడు. షణ్ముఖ వెనుక ఉండడాన్ని వారు గమనించలేదు. హారన్ కొట్టకుండా డ్రైవర్ వాహనాన్ని వెనుకకు నడపడంతో బాలుడ్ని ఢీకొంది. దీంతో షణ్ముఖ తల, ముక్కునుంచి రక్తం రావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి తిరుమల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. దీంతో పండగ పూట పాలవలసలో విషాదఛాయలు అలముకున్నాయి. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.



షణ్ముఖ (ఫైల్)

ఆ విధ్వంసానికి పదేళ్లు

- జిల్లాపై విరుచుకుపడిన హుద్‌హుద్
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- తోటలు, కోళ్ల ఫారాలు, పశువుల శాలలు ధ్వంసం
- ఇళ్లు కూలడంతో నిరాశ్రయులైన ప్రజలు

హుద్‌హుద్.. ఈ పేరు వింటే చాలు ఇప్పటికీ జిల్లా ప్రజల గుండెలు గుభేల్‌మంటాయి. ఈ తుఫాన్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. మూడు రోజుల పాటు ప్రళయంలా విరుచుకు పడింది. గంటకు 220 కి.మీ. వేగంతో వీచిన భీకర గాలులకు జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. వందల సంఖ్యలో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. ఇళ్లు నేలమట్ట మయ్యాయి. పంటలు, తోటలు ధ్వంసమయ్యాయి. పశుపక్ష్యాదులు మృతి చెందాయి. ఎందరో నిరాశ్రులయ్యారు. ఆ విలయం వచ్చి నేటికి పదేళ్లు పూర్తయినా.. జిల్లా వాసులను హుద్‌హుద్ భయం వెంటాడుతూనే ఉంది.



దేశపాత్రునిపాలెం వద్ద కూలిన జీడి చెట్లను పరిశీలిస్తున్న అప్పటి మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే లలితకుమారి, టీడీపీ నాయకురాలు రాజకుమారి (ఫైల్)

(శృంగవరపుకోట)

జిల్లాలో 2014 అక్టోబరు 12న హుద్‌హుద్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా విశాఖ మహానగరానికి ఆనుకుని ఉన్న శృంగవరపుకోట నియోజక వర్గానికి ఈ తుఫాన్‌తో తీవ్ర నష్టం వాటిల్లింది. అక్టోబరు 11 మధ్యాహ్నం నుంచే ఈదురుగాలులు ప్రారంభమయ్యాయి. రాత్రి సమయానికి తీవ్ర రూపం దాల్చాయి. దీంతో ఎక్కడికక్కడే విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. నియోజకవర్గం అంధకారమైంది. తాగు, వాడుక నీటికి ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లింది. విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు ఈ శాఖ అధికారులు అష్ట కష్టాలు పడ్డారు. కొత్తవలస, లక్కవరపుకోట మండలాల పరిధిలో మామిడి, జీడీ, టేకు తోటలు నేలమట్టమవడంతో రైతులు భారీగా నష్టపోయారు. విశాఖ-అరకు రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిపోవడంతో రాకపోకలు పునరిద్ధరించేందుకు మూడు రోజులు పట్టింది. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో పోలీసులు పెద్దపెద్ద రంపాలతో చెట్లను కోసి తొలగించారు. కోళ్ల ఫారాల రేకుల షెడ్లు ఎగిరిపోవడంతో కోళ్లన్నీ చనిపోయాయి. పశువుల శాలలు గాలిలో తేలియాడాయి. కన్నెలు(తాడు) తెప్పుకొని పశువులు పారిపోయాయి. కొన్ని మృతి చెందగా, మరి కొన్ని గాయాలతో రైతులకు దొరికాయి. సంతగైరమ్మ పేటలో పది కుటుంబాలు నిరాశ్రయులు అవడంతో వారం రోజులు పాటు ఈ కుటుంబాలకు పునరావాసం కల్పించారు. జామి మండల పరిధిలో గోస్తనీ నదిలో ఓ వ్యక్తి కొట్టుకుపోతున్నట్లు సమాచారం రావడంతో అప్పటి ఎస్.కోట సీఐ లక్ష్మణ మూర్తి స్థానికులతో కలసి లైఫ్‌బోట్లు సహాయంతో అతన్ని రక్షించారు. అక్టోబరు 14న తుఫాన్ తీరం దాటే వరకూ మూడు రోజుల పాటు ప్రజలు భయంతో వణికిపోయారు. విశాఖలో అప్పటి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు మకాం వేసి తుఫాన్ సహాయక చర్యలు చేపట్టారు. అప్పటి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టీడీపీ నాయకురాలు నన్నపునేని రాజకుమారిలను శృంగవరపుకోటకు పంపించారు. జరిగిన నష్టాన్ని అప్పటి, ప్రస్తుత శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి ద్వారా తెలుసుకున్నారు. జామి మండల పరిధిలో ఇళ్లు నేలమట్టమైనట్లు ఎమ్మెల్యే లలితకుమారి సీఎం చంద్రబాబు దృష్టికి తేవడంతో అలమండ గ్రామంలో 165 హుద్‌హుద్ గృహాలను నిర్మించారు.



జామి మండలం అలమండలో నిర్మించిన హుద్‌హుద్ ఇళ్లు



తుమ్మకాపల్లి-దేవరాపల్లి రోడ్డులో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ (ఫైల్)

బతుకుపై ఆశలు వదులుకున్నా..



ఆ రోజు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తేలిక పాటి గాలి వచ్చింది. అప్పుడు మేతకు తోలిన పశువులను శాలలో కట్టాను. అరగంటలో గాలి తీవ్రత పెరిగింది. కళ్ల ముందే పశువుల పాక ఎగిరిపోయింది. కన్నెలు తెంపుకొని ఆవులు పారిపోయాయి. ఊరిలోకి వెళ్దామంటే చెట్లుపడి పోతున్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోతున్నాయి. పక్కనే ఉన్న గోల్డ్‌స్టార్, మహా మయి పరిశ్రమల రేకులు గాల్లో ఎగురుతున్నాయి. బతుకుపై ఆశ వదులుకున్నా. కొంత సమయం గాలి విరామం ఇచ్చింది. ఇంటికి పరిగెత్తాను. మూడు రోజుల తరువాత పశువులను వెతికేందుకు బయటకు వచ్చాను. చిన్నచిన్న గాయాలతో పొలాల్లో దొరికాయి.

-అమ్మతల్లి, శ్రీరాంపురం గ్రామం, లక్కవరపుకోట

తీవ్రంగా నష్టపోయాం..



హుద్‌హుద్ ధాటికి మామిడి, జీడి తోటలు దెబ్బతిన్నాయి. పొలాలు బీడుగా మారాయి. ధ్వంసమైన తోటలను మళ్లీ పెంచుకొనేందుకు ఇంతకాలం పట్టింది. పేదలకు చెందిన నివాసాలు నేలకూలాయి. అలమండ, నారాయణపురం, కుద్దుపాలెం గ్రామాలకు ఎక్కువగా నష్టం జరిగింది. హుద్‌హుద్ బాధితులందరికీ అప్పటి ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇచ్చింది.

-అప్పలనాయుడు, అలమండ, జామి మండలం


18 న విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
-1995-
STORY, SCREENPLAY, DIRECTION PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU) , Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS OCTOBER 18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
THE OBSERVER IS OBSERVED


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM


SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA MURALI KRISHNA CHINTALAPATI PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (SE)


దసరా శుభాకాంక్షలు
THE DESTROYER
DR. LAKSHMANA RAO DIGGALA, DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN



people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS TELUGU

కామాక్షిదేవి సన్నిధిలో మంత్రి కొండపల్లి


మంత్రి కొండపల్లికి అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

దత్తిరాజేరు: చౌదంతివలస గ్రామంలోని మహాకామాక్షిదేవి అమ్మవారిని శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దర్శించుకున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమ్మవారికి పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంవద్ద అన్నసమారాధన చేశారు. అనంతరం ఎస్.ఉదయ్‌కుమార్ దంపతులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, గ్రామ టీడీపీ నాయకులు సీతారాం, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్, పార్టీ నాయకులు చెల్లూరు సత్యారావు, మరత రాము, మంత్రి రామారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు

నెల్లిమర్ల: హిమాచల్‌ప్రదేశ్‌లోని నగ్రోటా భగవాన్ పట్టణంలో ఈ నెల 6వ తేదీ నుంచి జరుగుతున్న జాతీయ స్థాయి సబ్‌జూనియర్, జూనియర్, యూత్, సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో నెల్లిమర్ల, కొండవెలగాడ, చంద్రంపేట గ్రామాలకు చెందిన ఆరుగురు క్రీడాకారులు పతకాలు సాధించారు. చంద్రంపేట గ్రామానికి చెందిన క్రీడాకారుడు శనపతి గురునాయుడు జూనియర్స్ విభాగంలో రజత పతకం సాధించాడు. కొండవెలగాడకు చెందిన బెల్లాన హారిక సబ్ జూనియర్స్ విభాగంలో రజత పతకం సాధించింది. చంద్రంపేటకు చెందిన కె.అనిల్‌కుమార్, కె.దినేష్ కుమార్ కాంస్య పతకాలు సాధించారు. నెల్లిమర్లకు చెందిన బెల్లాన చంద్రిక జూనియర్స్‌లో రజత పతకం సాధించింది. బి.భార్గవి సబ్ జూనియర్స్ విభాగంలో రజత పతకం సాధించింది. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన వీరిని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మీనరేంద్ర, కార్యదర్శి చల్లా రాము, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ, దిన్నాబాబు, బడేటి వెంకటరామయ్య అభినందించారు. కోచ్‌లు చల్లా రాము, అల్లూరి శ్రీనివాసరావు, సీహెచ్ మధులను ప్రశంసించారు

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

నెల్లిమర్ల: ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు సూచించారు. విజయనగరానికి చెందిన కాష్వీ ఆసుపత్రి ఆధ్వర్యంలో సారిపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారపు అలవాట్లను బట్టి మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బంగార్రాజును పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గేదెల రాజారావు, ఆల్తి శ్రీనివాసరావు, లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, బోనుమహంతి ఆదినారాయణ, సారిపల్లి బాబూరావు, పి.వెంకటరావు, సారిపల్లి గోపాలకృష్ణమూర్తి, జనసేన నాయకుడు మజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు వెండి ఆభరణాలు

నెల్లిమర్ల: నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో నూతనంగా నిర్మించిన శ్రీసంతోషిమాత ఆలయానికి అదే గ్రామానికి చెందిన గుండోజీ సత్యనారాయణ, లక్ష్మణ దంపతులు, వారి కుమారుడు గుండోజీ శంకర్, లక్ష్మి దంపతులు రూ1.25లక్షల విలువైన వెండి ఆభరణాలను వితరణగా అందజేశారు. శుక్రవారం వారు గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అమ్మవారికి వెండి కిరీటం, అభయహస్తం, వెండి కుంకుమ భరిణ, వెండికాసుల పేరు (జడపాయ)లతో పాటు పట్టుచీరను అందజేశారు. గ్రామపెద్దలు గుండోజీ సత్తిబాబు కుటుంబీకులను, ఇటీవల జాతీయ స్థాయి అవార్డు పొందిన కడలి ప్రకాశరావు మాస్టారును సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గ్రామ పెద్దలు ఎం.ఎం.నాయుడు, పోలుబోతు నారాయణ మూర్తి, కాళ్ల రాజశేఖర్, అవనాపు మురళీకృష్ణ, ఉపాధ్యాయులు కడలి రమేష్ కుమార్, తాలాడ మహేష్, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నెల్లిమర్లలో అన్న సమారాధన


అన్నసమారాధనను ప్రారంభిస్తున్న చనమల్లు వెంకటరమణ

నెల్లిమర్ల: నగర పంచాయితీ పరిధిలోని రెల్లి వీధిలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకట రమణ, జనసేన నాయకుడు సంచాన శ్రీనివాసరావు, టీడీపీ నాయకురాలు పొడుగు కృష్ణవేణి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులు వేగవంతం: ఎంపీ


గేటు వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న ఎంపీ కలిశెట్టి

దత్తిరాజేరు: పెదమానాపురం రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సూచించారు. శుక్రవారం ఫ్లైఓవర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు కలుగుతున్న తీవ్ర అసౌకర్యానికి అడ్డుకట్ట వేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర పోలీసు, రైల్వే పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌పీఎఫ్, పోలీసు, ఆర్‌అండ్‌బీ అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో ఎంపీ మాట్లాడారు. అనంతరం అక్కడి ప్రయాణికులకు కలుగుతున్న ఇబ్బందులను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. గత 15 సంవత్సరాల నుంచి ఇక్కడ ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్నాయని ప్రయాణికులు తెలిపారు. ఒక్కసారి గేటు వేస్తే 2 నుంచి 3 రైళ్లు వెళ్లే వరకు తీయడం లేదని చెప్పారు. ఒక్కోసారి 20 నుంచి 35 నిమిషాల పాటు వేచిచూడాల్సి వస్తోందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అక్కడ ఉన్న గేట్‌మేన్‌తో మాట్లాడగా... ఒక్క 10 నిమిషాలు గేటు వేస్తే వందకుపైగా వాహనాలు వస్తున్నాయని... గేటు వేయడానికి కూడా దాదాపు 10 నిమిషాలు ఆలస్యం అవుతోందని తెలిపారు. ఈ సమస్యలను విన్న ఎంపీ కలిశెట్టి రైల్వే, ఆర్‌అండ్‌బీ, స్టేట్ హైవే అధికారులు, ఫ్లైఓవర్ కాంట్రాక్టర్‌లతో మాట్లాడి ఎట్టి పరిస్థితుల్లో నూ సంక్రాంతికి ముందుగా దీన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ అత్యంత రద్దీగా ఉండే ఈ గేటు వద్ద ప్రమాదాలు జరగకుండా నలుగురు కానిస్టేబుళ్లను నియమించాలని సూచించారు.

బంగారు దుకాణంలో చోరీ కేసు నిందితుల అరెస్టు


నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు

బొండపల్లి: గొట్లాం గ్రామంలో గల సిద్ధి వినాయక బంగారు ఆభరణాల దుకాణంలో గతనెల 14వ తేదీ అర్ధరాత్రి జరిగిన చోరీకి సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం బొండపల్లి పోలీసు స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గునా జిల్లా సింగ్వాసా గ్రామానికి చెందిన అయజ్, సుల్తానా మోగియా, మరో నలుగురు వ్యక్తులు కలిసి దుకాణంలో చోరీకి పాల్పడ్డారని తెలిపారు. అర తులం బంగారు వస్తువులతో పాటు 10 కేజీల వెండి ఆభరణాలను అపహరించుకుపోయినట్లు తెలిపారు. ప్రధాన నిందితులు ఇద్దరూ శుక్రవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో నెలివాడ జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు పట్టుకొని విచారించారు. దీంతో విషయాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ఈ చోరీ కేసులో మరో నలుగురు నిందితులు వివేక్, చూరమ్, పురం, సచిన్‌లను, ఆభరణాలను కొనుగోలు చేసిన శైతేంద్ర సోనీలను అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు. నిందితుల నుంచి అరకేజీ వెండి వస్తువులతో పాటు రూ.వెయ్యి నగదు, చోరీకి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీరిపై గతంలో జిల్లా కేంద్రంలోని టూటౌన్, రూరల్ పోలీసు స్టేషన్‌లలో దొంగతనాల కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఈ కేసు త్వరితంగా పరిష్కారమయ్యేందుకు కృషి చేసిన బొండపల్లి ఎస్‌ఐ యు.మహేష్, సీపీఎస్ ఎస్‌ఐ ఎ.సత్యనారాయణ, కానిస్టేబుళ్లు ఇమ్రాన్‌ఖాన్, డి.శంకరరావు, టి.అప్పలనాయుడు, ఆర్‌వీనాయుడు, బి.రవికుమార్‌లను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించడంతోపాటు రివార్డులు కూడా ప్రకటించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో గజపతినగరం సీఐ జీఏవీ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

14న పబ్లిక్ గ్రీవెన్స్ రద్దు

విజయనగరం క్రైం: నగరంలో ఈ నెల 13న విజయనగరం ఉత్సవాలు, 14, 15 తేదీల్లో పైడిమాంబ తొలేళ్ల, సిరిమానోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో 14న నిర్వహించనున్న పబ్లిక్ గ్రీవెన్స్ రద్దు చేస్తున్నట్టు ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

రేపటి నుంచి పైడితల్లమ్మ ఉత్సవాలు

గరివిడి: కోడూరులో ఆదివారం నుంచి గ్రామ దేవత పైడితల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. పంచాయితీ పరిధిలో గల రిక్షా కాలనీ, వైఎస్‌ఆర్ కాలనీ, వాలిపేట గ్రామాలలో కూడా ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. బుధవారం వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. ఈమేరకు ఆలయాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు.

పశువులను తరలిస్తున్న వాహనాలు స్వాధీనం

నెల్లిమర్ల: పశువులను అక్రమంగా తరలిస్తున్న రెండు టాటా ఏస్ వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బి.గణేష్ తెలిపారు. రాజాం నుంచి అలమండ సంతకు ఈ వాహనాలు వెళుతున్నట్టు ఆయన తెలిపారు. పశువులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, రెండు వాహనాలను సీజ్ చేశామని చెప్పారు. వాహనాల్లో తరలిస్తున్న 21 పశువులను గోశాలకు అప్పగించామని తెలిపారు. అలాగే ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్యం సీసాలు తరలిస్తుండగా...

గజపతినగరం: అక్రమంగా మద్యం తరలిస్తూ 11 సీసాలతో నిందితుడు పట్టుబడినట్లు ఎస్‌ఐ కె.లక్ష్మణరావు శనివారం తెలిపారు. పురిటిపెంట గ్రామ పంచాయితీ మామిడి బంద కాలనీకి చెందిన సత్యనారాయణరాజు అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. అతని నుంచి మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బడిదేవర కొండపై తవ్వకాలు ఆపాలి

బెలగాం: బడిదేవర కొండపై మైనింగ్ అనుమతులు రద్దు చేసి క్వారీ పనులు ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గిరిజనులు అనేక సార్లు అధికారులకు, పాలకులకు విన్నవించుకున్నా బడిదేవ ర కొండపై క్వారీ పనులు ఆపడం లేదని అన్నారు. గిరిజనులు ఆ కొండను దేవతగా కొలిచి పూజలు చేస్తారని, ఆ కొండపై గిరిజనులకు ఆర్వోఎఫ్ పట్టాలు కూడా ఇచ్చారని, వారు పోడు వ్యవసాయం కూడా చేసుకుంటున్నారని తెలిపారు. వెంటనే మైనింగ్ లైసెన్స్ రద్దు చేసి తవ్వకాలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రాము పాల్గొన్నారు.

నవదుర్గ నిజరూప దర్శనం నేడు

రాజాం రూరల్: విజయదశమి పర్వదినం సందర్భంగా ఈనెల 12న శనివారం భక్తులకు నవదుర్గ అమ్మవారి నిజరూప దర్శనం కల్పించనున్నారు. ఈమేరకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ఏడాదికోమారు మాత్రమే అమ్మవారి నిజరూపాన్ని దర్శనం చేసుకునే అవకాశాన్ని భక్తులకు కల్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా అమ్మవారి నిజరూప దర్శనం కల్పిస్తామని ఈవో పొన్నాడ శ్యామలరావు తెలిపారు.

హామీలు అమలు చేయండి

సాలూరు రూరల్: ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.వేణు డిమాండ్ చేశారు. శుక్రవారం సాలూరులో సీపీఎం మహాసభ నిర్వహించారు. పార్టీ సీనియర్ సభ్యుడు పోలరాజు జెండా ఆవిష్కరించారు. సీపీఎం పట్టణ నాయకుడు టి.శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బాలికలకు భరోసానిద్దాం

● కలెక్టర్ అంబేద్కర్
● ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

కలెక్టరేట్: బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలని కలెక్టర్ అంబేడ్కర్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్అండ్‌బీ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. దీనిని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, బాలల హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షురాలు హిమబిందు, ఐసీడీఎస్ పీడీ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని పలుచోట్ల బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



కలెక్టరేట్: ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ అంబేద్కర్


బొబ్బిలి: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


బొబ్బిలి రూరల్: నారాయణప్పవలసలో..



రాజాం: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


వేపాడ: నీలకంఠరాజపురంలో ర్యాలీ

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

విజయనగరం క్రైం: విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంకలాం సమీపంలో బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్టు దిశ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ఇ.నర్సింహమూర్తి తెలిపారు. భీమునిపట్నంలోని ఒక పౌల్ట్రీఫారంలో ఒక కుటుంబం కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తోంది. వారి కుమార్తె దివ్యాంగురాలు కావడంతో ఆమె కూడా వారితో పాటే ఉంటోంది. అదే పౌల్ట్రీలో పాచిపెంటకు చెందిన పిన్నింటి రాజేంద్ర(45) కూలి పని చేస్తున్నాడు. ఈ నెల 9న రాజేంద్ర దివ్యాంగురాలైన బాలికకు మాయమాటలు చెప్పి మోటారు సైకిల్‌పై తీసుకువెళ్లాడు. రాజేంద్ర బాలికపై గుంకలాం గ్రామంలోని మామిడితోటలో అత్యాచారం చేసి.. జంక్షన్‌లో ఉన్న పాన్‌షాప్‌కు వచ్చి బాలికను, మోటారు సైకిల్‌ను అక్కడే వదిలేసి పరారయ్యాడు. పాన్‌షాప్ యజమానికి అనుమానం వచ్చి రూరల్ పోలీసులకు సమాచారం అందించాడు. దీనిపై ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ నర్సింహమూర్తికి దర్యాప్తు మొదలుపెట్టారు. నిందుతుడిని పి.కోనవలస వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

బాడంగి: పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలికి చెందిన చొప్ప రామారావు(41) మద్యానికి బానిసయ్యాడు. గురువారం అత్తవారి ఊరైన వీరసాగరం వచ్చాడు. మద్యానికి బానిసైన రామారావును అతని భార్య మందలించడంతో వీరసాగరం వద్ద గురువారం రాత్రి పురుగు మందు తాగాడు. గుర్తించి కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంపై బాడంగి సీహెచ్‌సీకి తరలించి అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్టు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

గంజాయితో పట్టుబడిన ముగ్గురు


పోలీసుల అదుపులో నిందితులు

డెంకాడ: విజయనగరం జిల్లా డెంకాడ మండలం నాతవలస టోల్‌గేట్ సమీపం లోని చెరువు గట్టు వద్ద గంజాయి తాగు తున్న ముగ్గురు యువకులను డెంకాడ పోలీ సులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 200 గ్రాముల గంజాయి, మూడు మొబైల్స్‌ను సీజ్ చేసినట్లుగా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నాతవలస టోల్‌గేట్ సమీపంలోని చెరువు గట్టు వద్ద శుక్రవారం కొంతమంది వ్యక్తులు గంజాయి తాగుతున్నాట్టుగా డెంకాడ పోలీసులకు వచ్చిన సమాచారంతో డెంకాడ ఎస్ఐ సన్యాసినాయుడు, సి బ్బందితో రైడ్ చేసి, చెరువుగట్టు మీద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపు లోకి తీసుకుని విచారణ చేపట్టారన్నారు. నిందితులను విశాఖపట్నం సిటీకి చెందిన గంటా చిరంజీవి, గోరిజిలి డానియల్ రాజ్, చిన్ని సమంత్‌లుగా గుర్తించి వారిని అదు పులోనికి తీసుకున్నారు. వీరికి గంజాయిని సరఫరా చేసిన వారి గురించి సమాచారం రాబట్టామని, అతడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. భోగాపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, డెంకాడ ఎస్ఐ సన్యాసినాయుడు, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

జూదరుల అరెస్టు

గుర్ల: మండలంలోని పెదబంటుపల్లి గ్రామం వద్ద శనివారం పోలీసుల దాడిలో జూదరులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండడంతో దాడిచేసి పట్టుకున్నామన్నారు. వారి నుంచి రూ.6వేల 210లు నగదును స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

బస్సుల్లో నిషేధిత వస్తువులు తరలిస్తే చర్యలు


ప్రైవేట్ బస్సులు పరిశీలిస్తున్న ఎంవీఐ శ్రావ్య

విజయనగరం క్రైం: జిల్లాలో ప్రైవేట్ బస్సుల్లో నిషేధిత వస్తువులు, వాహనాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ ఉప కమిషనర్ మణికుమార్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు, నగర శివారుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ బస్సుల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలన్నారు. బస్సుల్లో నిబంధనలు అతిక్రమించి ద్విచక్ర వాహనాలను రవాణా చేస్తున్నారని, పట్టుబడితే భారీ అపరాధ రుసుము తప్పదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎంవీఐలు వి.వెంకటరావు, పి.శివరాం గోపాల్, వి.శ్రావ్య సిబ్బంది పాల్గొన్నారు.

పైడిమాంబ దీక్షాధారుల ఘటాల ఊరేగింపు


పైడిమాంబ దీక్షాధారుల ఆధ్వర్యంలో ఘటాల ఊరేగింపు దృశ్యం

విజయనగరం రూరల్: పైడిమాంబ దీక్షాధారణ చేసిన భక్తులు శనివారం నాడు ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల దీక్ష, అర్థమండల దీక్ష చేసేవారంతా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షాధారుల సంఘం ప్రతినిధులు మహాపాత్రో, అచ్చిరెడ్డితో పాటు, పలువురు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆలయ డీసీ ప్రసాదరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు


శ్రీదేవి, భూదేవి సమేతంగా ఉరేగుతున్న వేంకటేశ్వరస్వామి

శృంగవరపుకోట రూరల్: మండలంలోని భవానీనగర్ శ్రీ కల్యాణవేంకటేశ్వర ప్రసన్నవైభోగ ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ధర్మకర్త కాండ్రేగుల జయవిష్ణు ఆధ్వర్యంలో జరిగాయి.

అన్నప్రసాద వితరణ

రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని డోలపేట శ్రీ కనదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం 4వేల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరైన ఏర్పాట్లు చేశారు. రుచికరమైన వంటలు చేసి భక్తులకు పెట్టడంతో ఆనందం వ్యక్తం చేశారు.

జనసేన కార్యకర్తకి పరామర్శ

బొబ్బిలి: మండలంలోని మెట్టవలస గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త ఎద్దు వాసు గత వారం పిన పెంకి వద్ద రోడ్డు ప్ర మాదంలో గాయాల పాలై రాజాం కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం నియోజకవర్గ ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా సొంత నిధులతో జనసైనికుడికి ఆర్థిక సాయం చేశారు. పార్టీ నాయకులు హరి ప్రసాద్, మహంతి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐని కలిసిన కల్లుగీత కార్మికులు

బొబ్బిలి రూరల్: బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం మండలంలో గల కల్లుగీత కార్మికులు ఎక్సైజ్ సీఐ పామోటి చిన్నంనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు చెట్టు ఎక్కినప్పుడు రక్షణ కవచం ఉపయోగించాలని, దీని వల్ల అనుకోకుండా కాలు జారినప్పటికీ ప్రమాదం ఉండదన్నారు.

ఇసుక వాహనాలతో ఇబ్బందులు

వంగర: కొండచాకరాపల్లి ఇసుక ర్యాంపు నుంచి భారీ వాహనాలు గ్రామంలో రహదారులను ఛిద్రం చేస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పలువురు ఇసుక ర్యాంపునకు చేరుకుని ఇసుక బండ్లు నిలుపుదల చేయాలని హెచ్చరించారు.

తగ్గింపు ధరల్లో నిత్యావసరాలు

● ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

విజయనగరం టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తగ్గింపు ధరల్లో నిత్యవసర సరుకుల విక్రయాన్ని స్థానిక ఆర్అండ్‌బీ రైతుబజార్ వద్ద రాష్ట్ర సెర్ప్, ఎంఎస్ ఎంఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ప్రారం భించారు. దీనిలో భాగంగా పామాయిల్ ప్యాకెట్ (850 గ్రాములు) రూ.110లు, సన్ ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ (910 గ్రాములు) రూ. 124కు వినియోగదారులకు అందజే శారు. కిలో టమోటో రూ. 45లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ అది తి గజపతిరాజు మాట్లాడుతూ, నిత్యవసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటు లోనే ఉన్నాయని, దీనికోసం ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ధరలు విపరీ తంగా పెరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సెర్ప్ సీఈవో వీర పాండ్యన్, జేసీ సేతు మాధవన్, డీఎస్‌వో మధుసూదనరావు, సివిల్ సప్లయ్ డీఎం మీనాకుమారి, మార్కెటింగ్ ఏడీ బి.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు


వేదికలను పరిశీలిస్తున్న ఎంఎల్ఏ అదితి గజపతిరాజు

విజయనగరం టౌన్: పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఈ నెల 13, 14 తేదీల్లో కలెక్టర్ అంబేడ్కర్ నేతృత్వంలో జిల్లా అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారని రాష్ట్ర సెర్ప్, ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కలెక్టర్, జేసీ సేతు మాధవన్, తదితరులతో కలిసి పట్టణంలో రెండు రోజులపాటు నిర్వహించే వేదికలను పరిశీలించారు. ఈ ఉత్సవాల్లో హాట్ బెలూన్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. మ్యూజికల్ నైట్ షో, ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారన్నారు. పట్టణ సుందరీకరణ పనులను పరిశీలించారు. విజయనగర చరిత్రను తెలిపేలా కోటలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఏర్పాట్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లను ఎంఎల్ఏ అదితి గజపతిరాజు శుక్రవారం పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.

విజయనగరం ఉత్సవ్ కోసం అంతర్యామి ఎంపిక


అంతర్యామి ప్రదర్శన

బొబ్బిలి: విజయనగరం పైడి తల్లి అమ్మవారి ఉత్సవాల సంద ర్భంగా విజయనగరం ఉత్సవ్‌లో భాగంగా ఏకపాత్రాభినయం, సాంఘిక, పౌరాణిక నాటికల ప్రదర్శనలో బొబ్బిలికి చెందిన ఆ నందోబ్రహ్మ అకాడమీ వారి అంతర్యా మి పౌరాణిక ఘట్టం ఎంపికైందని దర్శకుడు విజయ మోహనరావు తెలిపారు. ఆ యన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ సాయంత్రం గురజాడ కళాభారతిలో అంతర్యామి ప్రదర్శించాలని కలెక్టర్ కార్యాలయం నుంచి ఆహ్వానం అందిందన్నారు.

పీటీసీ ప్రిన్సిపాల్‌గా రామచంద్రరాజు


ప్రిన్సిపాల్ ఆనందబాబును సత్కరిస్తున్న బాబ్జీ

విజయనగరం క్రైం: రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు అడిషనల్ ఎస్పీలకు ఎస్పీ లుగా పదోన్నతి కల్పిస్తూ పోస్టింగులు కేటాయించారు. పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్‌గా డి.రామచంద్రరాజుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ ప్రిన్సిపాల్‌గా వున్న టి.ఆనందబాబును హోంగార్డ్సు కమాండెంట్ (విజయవాడ)కు బదిలీ చేశారు.

విజయనగరం దాసన్నపేట: పోలీసు శిక్షణ కళాశాలను రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాశాలగా తీర్చిదిద్దేందుకు ప్రిన్సిపాల్ ఆనందబాబు చేసిన కృషి అభినందనీయమని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన బదిలీల్లో భాగంగా ప్రిన్సిపాల్ ఆనందబాబును హోంగార్డ్సు గ్రూప్ కమాండెంట్‌గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆనందబాబును సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బీఏ రావు, రామచంద్రరాజు, రొంగలిపోతన్న తదితరులున్నారు.

కల్వర్టుకు మరమ్మతు పనులు


కల్వర్టు పనులు చేస్తున్న దృశ్యం

బొబ్బిలి రూరల్: బొబ్బిలి మున్సిపాలిటీ పరిధి కోరాడ వీధి మసీదు కూడలి వద్ద గల కల్వర్టు పాడవడంతో ఆ వీధి వారు, చిన్న పిల్లలు, వాహనదారులు చాలా రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక పౌరుడు, బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు రేవళ్ల కిరణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లి మరమ్మతులు చేయమని కోరారు. ఆయన వినతికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ రామలక్ష్మి సంబంధిత సిబ్బందికి ఆదేశాలిచ్చి శుక్రవారం కల్వర్టు మరమ్మతు పనులు ప్రారంభించేలా చేశారు. కల్వర్టు మరమ్మతులు చేయడం ఎంతో సంతో షంగా ఉందని, కమిషనర్‌కు కోరాడ వీధి వాసులు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

వంగర: వంగర మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు బొత్స రామారావునాయుడు గురువారం అర్ధరాత్రి మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. 25ఏళ్ల పాటు ఆయన సర్పంచ్‌గా పని చేసి గ్రామంలో పలు ఆలయాల నిర్మాణానికి కృషి చేశారు. రామారావు మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే కోండ్రు మురళిమోహన్ అన్నారు. పలువురు పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

తల్లి మృతిపై అనుమానంతో ఫిర్యాదు

రాజాం రూరల్: తన తల్లి బత్తుల యశోద (62) మృతిపై తనకు అనుమానాలు ఉన్నాయని పట్టణంలోని బాబానగర్ కాలనీ మూడో లైన్‌లో నివాసముంటున్న బత్తుల గిరీష్ కుమార్ రాజాం పోలీసులకు శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశాడు. శుక్రవారం ఉదయం 11.30 గంటల సమయంలో తన ఇంట్లోనే యశోద మృతి చెందిందని, ఆమె మృతిపై అనుమానాలు ఉన్నాయని, దీనిపై దర్యాప్తు నిర్వహించాలని పోలీసులను కోరాడు. టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

● ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
● మహిషాసురమర్దనిగా దర్శనమిచ్చిన అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గమ్మతల్లి మహిషాసురమర్దనిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి బృందం)


బొండపల్లి: దుర్గాదేవికి పూజలు చేస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది


ఎస్.కోట: సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


చీపురుపల్లి: మహిషాసురమర్దనిగా కనక మహాలక్ష్మి


బొబ్బిలి: మహిషాసుర మర్దనిగా దాడితల్లి


రామభద్రపురం: పూజలందుకుంటున్న దుర్గాదేవి


గజపతినగరంలో పూజలు అందుకుంటున్న కనకదుర్గ


గరివిడిలో..


సంతకవిటి: మోదుగులపేటలో కుంకుమ పూజలు


బొబ్బిలి రూరల్: అలజంగిలో కుంకుమార్చనలు


జామి: బజారుసెంటర్‌లో దీపారాధన


రాజాం రూరల్: గురవాంలో లక్ష కుంకుమార్చన

ఎంఎస్‌ఎంఈ పార్కు స్థల పరిశీలన

విజయనగరం టౌన్: రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలతో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయించాలనే లక్ష్యంతో జిల్లా కేంద్రంలో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు రాష్ట్ర సెర్ప్, ఎంఎస్‌ఎంఈ, ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రం సమీపం గోపాలపురం వద్ద అందుబాటులో ఉన్న 15 ఎకరాల స్థలంలో స్వయం సహాయక సంఘాల ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఎంఎల్‌ఏ అదితి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి వెళ్లి శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. గోపాలపురం వద్ద 19.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉండగా, 5 ఎకరాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కేటాయించామని, మిగతా 14.5 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ పర్యటనలో సెర్ప్ సీఈవో వీరపాండ్యన్, జేసీ సేతు మాధవన్, ఆర్డీవో దాట్ల కీర్తి, తహసీల్దార్ కూర్మనాథరావు, డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

పైడిమాంబ ఆలయంలో ముగియనున్న శరన్నవరాత్రులు

విజయనగరం రూరల్: పైడిమాంబ ఆలయంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. పైడిమాంబ రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వనంగుడి, మూడులాంతర్ల వద్ద ఉన్న చదురుగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహార్నవమి సందర్భంగా పైడిమాంబకు పుష్పాలంకరణ చేశారు. వివిధ రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించారు. శనివారం దసరా సందర్భంగా పైడిమాంబ ఆలయాలని వివిధ రకాల పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు.

దుర్గాదేవికి హైకోర్టు జడ్జి పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

వంగర: రుషింగి దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గేదెల తుషార్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ధర్మకర్త రాజగోపాలరావు వారికి స్వాగతం పలికారు. అలాగే సీతారాంపురం, వంగర, కొట్టిశ, మరువాడ, కింజంగి, పటువర్ధనం దుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డీలర్ల నియామకానికి చర్యలు

గరుగుబిల్లి: మండలంలో భర్తీకాని రేషన్ డీలర్ల నియామకానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తహసీల్దార్ పి.జయ తెలిపారు. దళాయివలస, మరుపెంట పంచాయతీల్లో గత కొన్నాళ్లుగా డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ రెండు పంచాయతీల్లో నిబంధనల మేరకు నియామకం చేపడతామని ఆమె చెప్పారు. ఇదిలా ఉండగా మరుపెంటకు పంచాయతీకి రెండు డీలర్ల పోస్టులు నియమించాలని పలువురు కోరుతున్నారు.

గౌరీశ్వరరావుకు రైతునేస్తం అవార్డు


గౌరీశ్వరరావు

రాజాం: ప్రకృతి వ్యవసాయ రైతు పెంకి గౌరీశ్వరరావుకు రైతు నేస్తం ఫౌండేషన్ అవార్డు లభించింది. ఈ నెల 20న స్వర్ణ భారతి ట్రస్టు (గన్నవరం) ఆధ్వర్యంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు నుంచి గౌరీశ్వరరావు అవార్డును అందుకోనున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం గౌరీశ్వరరావు తన కుటుంబ సభ్యుల సహకారంతో వంగర మండలం కొత్తవలస గ్రామ పరిధిలో గత పదేళ్లుగా రసాయనాల జోలికి పోకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. రెండు ఎకరాల్లో వరి, పెసలు, మినుములు, నువ్వులు, నాలుగు ఎకరాల్లో మామిడి, జీడి పంటలు పండిస్తున్నారు. ఇటీవల రైతు నేస్తం ఫౌండేషన్(హైదరాబాద్) బృందం ఈ పంటలను పరిశీలించి గౌరీశ్వరరావును అవార్డుకు ఎంపిక చేసింది. తోటపల్లి జట్టు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డొల్లు పారినాయుడు, రైతు నేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు గౌరీశ్వరరావును అభినందించారు.

పండగవేళ కానరాని మద్యం

- ఖాళీగా షాపులు.. విలవిలలాడుతున్న మందుబాబులు
- ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ.. ఐదురోజుల్లో కొత్త నిల్వలు

రాజాం రూరల్: జిల్లా అంతటా మద్యం ప్రియులు విలవిల్లాడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త మద్యం పాలసీ ప్రకటించి ంది. ప్రైవేటుకే మద్యం విక్రయాలు అప్పగించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించింది. దరఖాస్తుల స్వీకరణకు తొలుత ఈనెల 9న గడువుగా నిర్ణయించింది. 11న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, 12న దసరా పర్వదినం నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ అమలయ్యేలా ఉత్త ర్వులు జారీ చేసింది. అయితే దసరా పర్వదినం సందర్భంగా బ్యాంకులకు సెలవు లు రావడం, ఎక్కడికక్కడ షాపుల్ని దక్కించుకునే ప్రక్రియలో భాగంగా వ్యాపా రులు సిండికేట్ కావడం వంటి చర్యల నేపథ్యంలో మద్యం పాలసీ అమలు తేదీని మారుస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో షాపులకు సక్రమంగా మద్యం సరఫరా కాకపోవడం, వచ్చిన బాటిళ్లు క్షణాల్లో అమ్ముడు కావడం, కొన్నిచోట్ల మద్యం షాపుల నుంచి నేరుగా గ్రామాలకు, బార్లకు మద్యాన్ని పక్కదారి పట్టించడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో షాపులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో బార్లను ఆశ్రయిస్తున్నారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొంది.

- గతనెల 30తోనే ప్రభుత్వ మద్యం దుకాణాల గడువు ముగిసింది. దీంతో అక్టోబరు 1న జిల్లావ్యాప్తంగా మద్యం దుకాణాలకు తాళాలు పడ్డాయి. అప్పటివ రకూ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా ప్రభుత్వం నుంచి వారికి సానుకూలమైన స్పందన లేకపోవడంతో కొత్త మ ద్యం పాలసీ అమలయ్యే వరకూ షాపుల్లో కొనసాగేందుకు వారు సుముఖత వ్యక్తం చేయలేదు. అయితే ఎక్సైజు ఉన్నతాధికారుల సంప్రదింపులతో అక్టోబరు 1 సా యంత్రం నుంచి షాపులు తెరిచి అమ్మకాలు కొనసాగించడం ప్రారంభించారు. అ యితే డిస్టిలరీల నుంచి షాపులకు సరిపడినంత మద్యం నిల్వలు సరఫరా కాకపో వడంతో మందుబాబులు అధికధరలు చెల్లిస్తూ బార్ల చుట్టూ తిరుగుతున్నారు.

● మరో అయిదు రోజులింతే..

ఈనెల 11 సాయంత్రంతో మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసింది. ఈనెల 14న లాటరీ ద్వారా షాపుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్నవారు ఈనెల 16 నుంచి షాపులు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఫలితంగా మద్యం దుకాణాల్లో మద్యం నిల్వల కోసం మరో అయిదు రోజుల పాటు ఇక్కట్లు తప్పేలా లేదు. ప్రధానంగా దసరా పండగ నేపథ్యంలో మద్యం అందుబాటులో లేకపోవడంపై మద్యం ప్రియుల నుంచి నిరశన వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే మద్యం నిల్వలున్న కొన్ని షాపుల్లో సిబ్బంది బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 వరకూ అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ముగిసిన బంగారమ్మ ఉత్సవాలు

రాజాం రూరల్: రాజాం కుమ్మరివీధిలో గత నెలరోజులుగా నిర్వహిస్తున్న బంగారమ్మ ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఆఖరి రోజు అమ్మవారి ఘటాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించు కునేందుకు భక్తులు బారులు తీరారు.

రేపటి నుంచి గ్రామదేవత ఉత్సవాలు

రాజాం గ్రామదేవత ప్రధానోత్సవాలు ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ ఉత్సవాలకు రాజాం పట్టణ వాసులు దేశంలో ఎక్కడ ఉన్నా వస్తుంటారు. ఉత్సవాలు సజావు గా నిర్వహించేందుకు యువత సహకరించాలని రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ కోరారు. వివాదాలకు ఆస్కారం ఇవ్వవద్దని, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మహిళలతో అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


బంగారమ్మ తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

రాయితీపై నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం, కురుపాం గిరిజన ప్రాంతంలో పేద గిరిజనులు అధికంగా ఉన్న కారణంగా ప్రభుత్వం రాయితీ ధరపై కందిపప్పు, ఉల్లి పంపిణీ చేయాలని గిరిజన సంఘ నాయకులు కోలక అవినాష్ విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, ఈ నేపథ్యంలో పేద గిరిజనులకు రాయితీపై నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. రేషన్ వాహనాల ద్వారా అందరికీ రాయితీ ధరపై కందిపప్పు అందలేదని, అన్ని కుటుంబాలకు కందిపప్పు పంపిణీ చేయాలని ఈయన విజ్ఞప్తి చేశారు.

వైటీసీ ఉద్యోగులకు జీతాల చెల్లింపు

గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గుమ్మలక్ష్మీపురం సాలూరు యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ్ పూర్తిగా జీతాలు చెల్లించారు. వీరికి గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించాల్సి ఉంది. ఈ సమస్య ఐటీడీఏ పీవో దృష్టికి వచ్చిన వెంటనే అందరికీ 8 నెలల జీతాలను చెల్లించారు. తమకు జీతాలు రావడంపై వైటీసీల ఉద్యోగులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

'సిండికేట్‌గా ఏర్పడలేదు'

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: పార్వతీపురం సర్కిల్ పరిధిలో మద్యం షాపుల దరఖాస్తుదారులు ఎటువంటి సిండికేట్‌గా ఏర్పడలేదని, షాపుల సంఖ్య పెరిగిందని పార్వతీపురం ఎక్సైజ్ సీఐ సురేష్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. గతంలో పార్వతీపురం పరిధిలో రెండు మద్యం షాపులు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య నాలుగైందని చెప్పారు. భామిని, కురుపాం, పాచిపెంట, గరుగుబిల్లి మండలాల పరిధిలో లైసెన్స్ ఫీజు రూ.55లక్షలుగా, పార్వతీపురం స్టేషన్ పరిధిలో ఉన్న పది షాపులకు జనాభా ప్రాతిపదికన రూ.65లక్షలుగా లైసెన్స్ ఫీజు నిర్ణయించడం వల్ల తక్కువ లైసెన్స్ ఫీజు ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ దరఖాస్తులు పడుతున్నాయని ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురించిన శీర్షికకు స్పందించి ఈ ప్రకటన విడుదల చేసినట్టు ఆయన తెలిపారు.

హెచ్‌ఐవీపై అవగాహన ర్యాలీ

కురుపాం: కురుపాంలో వైడీవో నెట్‌వర్క్ ఔట్‌రీచ్ వర్కరు ఎ.గీతారాణి ఆధ్వర్యంలో శనివారం మీకు తెలుసా కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై సలహాలు, సూచనల కోసం 1097 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు.

పేదల పక్షపాతి చంద్రబాబు

సాలూరు రూరల్: పేదల పక్షపాతి చంద్రబాబు అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్పీ భంజ్‌దేవ్ అన్నారు. సాలూరు చినబజారు సెంటర్‌లో ప్రభుత్వం రాయితీ ధరలపై విక్రయిస్తున్న నూనె షాపును ఆయన శుక్రవారం ప్రారంభించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతి రావు (చిట్టి), కౌన్సిలర్ శైలజ, పార్టీ నాయకులు డబ్బి కృష్ణ, అల్లు అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ● **కురుపాం:** వంట నూనెను సరసమైన ధరకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా శుక్రవారం కురుపాం లోని రావాడ రోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసి ప్రత్యేక కౌంటర్‌ను టీడీపీ మండల కన్వీనర్ కేవీ కొండయ్య ప్రారంభించారు. పామాయిల్ రూ.110, ఆధార్ ఆయిల్ రూ.124లకు అమ్మకాలు చేపట్టారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీల్లో సత్తా


సాఫ్ట్‌బాల్ క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

బొబ్బిలి రూరల్: మండలంలోని పారాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పీడీ నల్ల వెంకటనాయుడు (కోచ్) ఆధ్వర్యంలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో, కర్నూలులో జరిగిన సాఫ్ట్‌బాల్ నేషనల్ పోటీల్లో తమ సత్తా చాటారు. జాతీయ స్థాయి పోటీల్లో మెన్ విభాగంలో మూడో స్థానం కైవసం చేసుకోగా, అమ్మాయిలు సూపర్ ఎయిట్(8) కి సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్‌బాల్ అధ్యక్షులు బేబీనాయన, ఉపాధ్యక్షులు సుంకర సాయి రమేష్, సెక్రటరీ విజయ్, రామమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు.

ఘనంగా బాలికల దినోత్సవం

భామిని: బాలికల సాధికారితకు లింగ సమానత్వం కీలకమని హోలీక్రాస్ సంస్థ డైరెక్టర్ కరణం ప్రభుదాస్ అన్నారు. భామినిలో సంస్థ శిక్షణా కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ బాలికలందరికీ నాణ్యమైన విద్య, గౌరవ ప్రదమైన జీవితం లభించేలా పలు కార్యక్రమాల ద్వారా హోలీక్రాస్ సంస్థ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటపాటలు నిర్వహించారు.

ఆర్.ఓ.సి.నెం.2067/2015/ఎ1, తేది: .10.2024 నగరపాలక సంస్థ కార్యాలయము, విజయనగరం

బహిరంగ వేలంపాట నోటీసు

విజయనగరం నగరపాలక సంస్థ ఆధీనములో రాజీవ్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు నూతనముగా నిర్మించిన షాపులు, ఓల్డ్ ఐ.డి.ఎస్. ఎం.టి.నందు ఖాళీగాయున్న గ్రౌండ్‌ఫ్లోర్ షాపులు, మొదటి అంతస్తు నందు ఖాళీగాయున్న షోరూములు, న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి. గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తు నందు గల ఖాళీగాయున్న వేలములు వేయుటకు గౌరవ కార్పొరేషన్ వారి తీర్మానం నెంబరు 48, తేది: 25.09.2024, తీర్మానం నెంబరు.49, తేది:25.09.2024మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్.నెం.56, తేది:02.05.2011 ప్రకారము తే: .10.2024ది ఉదయం గం.10.00లకు నుండి సాయంత్రం గం.5.00ల వరకు దిగువ తెలియజేయబడిన వివరములు ప్రకారము బహిరంగవేలములు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు విజయనగరం జిల్లా గజిట్ నోటిఫికేషన్ నెం.534/2023/ఏ8, తే.28.08.2023దిలో ఉదహరించిన వేలం షరతులకు లోబడి పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వివరములు

వ.నెం	ఫ్లోర్స్	షాపు రూము వివరములు	విస్తీర్ణము చ.అ.లలో	ధరావత్తు సొమ్ము	బ్యాంకు గ్యారంటీ	నిర్ణయించిన చ. అనకు రేటు	సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ	లీజు కాలము
1	గ్రౌండ్ ఫ్లోర్	రాజీవ్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏరియా నందు షాపులు 1)ఓ.సి.జనరల్‌షాపుల రూములు నెంబర్లు 1,3,4,5,9,10,11,12, 13,14,15,17,18,19,20 2) షెడ్యూల్ కులముల (ఎస్సీ) వారికి షాపు నెం.2,22 3)షెడ్యూల్ కులముల (ఎస్‌టి) వారికి షాపు నెం.7,16 4) షెడ్యూల్ తెగల (ఎస్టీ) వారికి షాపు నెం.8 5)వికలాంగుల (ఓపెన్) షాపు నెం.6 6) వాషర్‌మెన్/నాయి బ్రాహ్మణుల 5శాతము క్రింద షాపు నెం.21	126 చ.అడుగులు	రూ. 25,000/-లు	రూ. 1,00,000/-లు	రూ. 39.21/-	రూ.4,940/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
2.న్యూ ఐ.డి.యస్.యం.టి.షాపింగ్ కాంప్లెక్స్								
వ.నెం	ఫ్లోర్స్	షాపు రూము వివరములు	విస్తీర్ణము చ.అ.లలో	ధరావత్తు సొమ్ము	బ్యాంకు గ్యారంటీ	నిర్ణయించిన చ. అనకు రేటు	సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (ఆఫ్‌సెట్ ప్రైస్)	లీజు కాలము
1	న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి. మొదటి అంతస్తు	షాపు నెం.1	376	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 35.62లు	రూ. 13,393/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
2	న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి. మొదటి అంతస్తు	షాపు నెం.5,11,17	220 (ఒక్కొక్క షాపునకు)	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 35.62లు	రూ. 7,836/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
3	న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి. మొదటి అంతస్తు	షెడ్యూల కులముల వారికి షాపు నెం.2,7,16	220 (ఒక్కొక్క షాపునకు)	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 35.62లు	రూ. 7,836/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
4	న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి. మొదటి అంతస్తు	షెడ్యూల తెగల వారికి షాపు నెం.8	220 (ఒక్కొక్క షాపునకు)	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 35.62లు	రూ. 7,836/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
5	న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి. మొదటి అంతస్తు	వికలాంగుల షాపు నెం.6	220 (ఒక్కొక్క షాపునకు)	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 35.62లు	రూ. 7,836/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
3.ఓల్డ్ ఐ.డి.యస్.యం.టి.షాపింగ్ కాంప్లెక్స్								
వ.నెం	ఫ్లోర్స్	షాపు రూము వివరములు	విస్తీర్ణము చ.అ.లలో	ధరావత్తు సొమ్ము	బ్యాంకు గ్యారంటీ	నిర్ణయించిన చ. అనకు రేటు	సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (ఆఫ్‌సెట్ ప్రైస్)	లీజు కాలము
1	ఓల్డ్ ఐ.డి.ఎస్.ఎం.టి.షాపింగ్ కాంప్లెక్స్‌నందు గ్రౌండ్‌ఫ్లోర్	షాపు నెం.3	220 (ఒక్కొక్క షాపునకు)	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 71.25లు	రూ. 15,675/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు
2	ఓల్డ్ ఐ.డి.ఎస్.ఎం.టి.షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు గల ఎ.బి.సి.బ్లాకుల నందు గల షోరూముల	ఎ.బ్లాక్ రూము నెం.9 10,50,51,52,53గలవి ఖాళీయున్నవి. బి.బ్లాక్ రూము నెం.11,12,13,14,15,16, 17,18,19,20 గల ఖాళీయున్నవి.	220 (ఒక్కొక్క షాపునకు)	రూ.25,000/-లు	రూ.1,00,000/-లు	రూ. 35.62లు	రూ. 7,836/-లు	పాట ఆమోదించిన తేదీ నుండి 3సం.లు

ప్రభుత్వ కార్యాలయములకు కావలసిన యెడల ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి రేటు నిర్ణయించబడును.

కావున ఆసక్తి గల పాటదారులు పై తెలియజేసిన షాపు రూములకు ఒక్కొక్క షాపునకు సంబంధిత పట్టికలో చూపిన ధరావత్తును రూ. 25,000/లు కమిషనర్, విజయనగరం నగరపాలక సంస్థవారి పేరు మీద తీసిన డిమాండ్‌డ్రాఫ్టును/ మునిసిపల్ ట్రెజరీ చలాన్ కాపీ గాని సమర్పించి బహిరంగ వేలములో పాల్గొనవలయును. ఏ కారణం చేతనైనా హెచ్చుపాటదారులు తమకు కేటాయించిన షాపు రూమును వద్దనుకున్న పక్షంలో వారు చెల్లించిన ధరావత్తు సొమ్ము బ్యాంకు గ్యారెంటీ తిరిగి చెల్లించబడదు.

నోట్: ఇదివరకు గుత్తలు సక్రమముగా చెల్లించనివారు లోగడ బకాయిలను చెల్లించనివారు, మరియు వారి కుటుంబసభ్యులు వేలమునందు పాల్గొనుటకు అనర్హులు. ఇంకను పై విషయములో వివరములు పొందగోరువారు కార్యాలయం పనివేళలలో రెవెన్యూ అధికారి/కార్యాలయ రెవెన్యూ విభాగము వారిని సంప్రదించవలసిన వారి నెంబర్లు కార్యాలయ పనివేళలలో రెవెన్యూ అధికారి/రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు వారలను సంప్రదించవలెను.

సం/- **కమిషనర్,**
విజయనగరం నగరపాలక సంస్థ

రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా



టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక

- వెంటనే అమల్లోకి వచ్చిన నియామకం
- రతన్ టాటా సవతి సోదరుడే నోయల్
- నలభై ఏళ్లకుపైగా టాటా గ్రూప్‌తో అనుబంధం

ముంబై: టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరుగుతోంది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్స్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎదురు చూస్తున్నా' అంటూ ఈ ప్రకటన వెలువడిన వెంటనే నోయల్ టాటా ట్వీట్ చేశారు.

2012లోనే తెరపైకి పేరు

ప్రచారానికి దూరంగా ఉండే నోయల్ టాటా పేరు నిజానికి 2012లోనే రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ చైర్మన్‌గా తెరపైకి వచ్చింది. అయితే అప్పట్లో ఆయన తన బావమరిది సైరస్ మిస్త్రీకి ఈ పదవి కట్టబెట్టేందుకు వీలుగా ఆ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదంటారు. ఇప్పుడు రతన్ టాటా, సైరస్ మిస్త్రీ ఇద్దరూ లేకపోవడంతో ఇక టాటా గ్రూప్ సారథ్యం స్వీకరించేందుకు నోయల్ టాటా కాదనలేదని సమాచారం.

టాటాల మనిషే

రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటాకు.. టాటా గ్రూప్‌తో నలభై ఏళ్లకుపైగా అనుబంధం ఉంది. టాటా గ్రూప్ రిటైల్ కంపెనీ 'ట్రెంట్' బహుముఖ విస్తరణలో నోయల్ టాటాది కీలక పాత్ర. 1998లో ఒక స్టోర్‌తో ప్రారంభించి వివిధ ఫార్మాట్లలో ఆ సంస్థను 700కుపైగా స్టోర్లకు విస్తరించారు. వెస్ట్‌సైడ్, జుడియో, క్రోమాతో పాటు ఇటీవల టాటాల గూటికి చేరిన బిగ్ బాస్కెట్ వంటి కంపెనీలన్నీ ట్రెంట్ గొడుకు కిందే పనిచేస్తాయి. లిస్టెడ్ కంపెనీ అయిన ట్రెంట్ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.1.81 లక్షల కోట్ల వరకు ఉంది. ఇదిగాక టాటా గ్రూప్ కంపెనీలైన వోల్టాస్, టాటా ఇంటర్నేషనల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వంటి అనేక టాటా గ్రూప్ కంపెనీలకూ నోయల్ చైర్మన్‌గా ఉన్నారు. వీటికి తోడు టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గానూ నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం

నావెల్ హెచ్ టాటా.. నోయల్ టాటా తండ్రి. తల్లి సిమోన్ హెచ్ టాటా స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త. సిమోన్ హెచ్ టాటా కంటే ముందే నావెల్ హెచ్ టాటా రతన్ టాటా తల్లి సూనూ కమిశారియట్‌ను వివాహం చేసుకున్నారు. ఆ పెళ్లి ద్వారా నావెల్ హెచ్ టాటాకు రతన్, జిమ్మీ జన్మించారు. ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో నోయల్ టాటా మాత్రమే వివాహితుడు. రతన్ టాటా, జిమ్మీ టాటా అవివాహితులు. నోయల్ టాటా భార్య ఆలూ మిస్త్రీ.. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ పగ్గాలు చేపట్టిన సైరస్ మిస్త్రీకి స్వయానా సోదరి. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ అధినేత పల్లోంజీ మిస్త్రీ కుమార్తె.

షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు టాటా సన్స్‌లో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద ప్రైవేట్ వాటాదారుగా ఉంది. నోయల్ టాటా-ఆలూ మిస్త్రీ దంపతులకు లీ, మాయ అనే కుమార్తెలతో పాటు నెవిల్లే అనే ఒక కుమారుడు ఉన్నారు. ఇందులో లీ టాటా.. ప్రస్తుతం తాజ్ హోటల్స్‌ను నిర్వహించే ది ఇండియన్ హోటల్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, మాయా టాటా క్యాపిటల్ కంపెనీలో ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు. కుమారుడు నెవిల్లే కూడా ట్రెంట్, స్టార్ బజార్ సారథ్య బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఆదాయ పన్ను వసూళ్లలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ఆదాయ పన్ను (ఐటీ) నికర వసూళ్లు అక్టోబరు 10వ తేదీ నాటికి 18.3 శాతం పెరిగి రూ.11.25 లక్షల కోట్లకు చేరాయి. అందులో వ్యక్తిగత ఐటీ వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇవికాకుండా సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూపంలో రూ.30,630 కోట్లు, ఇతర పన్నులు రూ.2150 కోట్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన పన్ను వసూలు మొత్తం రూ.9.51 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అక్టోబరు 10వ తేదీ మధ్య కాలంలో పన్ను రిఫండ్స్ మొత్తం రూ.2.31 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 46 శాతం అధికం. స్థూల ప్రాతిపదికన ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.3 శాతం పెరిగి రూ.13.57 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో వ్యక్తిగత ఐటీ వసూలు రూ.7.13 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూలు రూ.6.11 లక్షల కోట్లుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో మొత్తం రూ.22.07 లక్షల కోట్లు వసూలు చేయాలన్నది ప్రభుత్వం బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

న్యూఢిల్లీ: విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు అక్టోబరు 4తో ముగిసిన వారంలో 370.9 కోట్ల డాలర్ల మేరకు తగ్గి 70,117.60 వద్ద స్థిరపడ్డాయని ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతకు ముందు వారంలో ఇవి చారిత్రక గరిష్ఠ స్థాయి 70,488.50 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే వారంలో బంగారం నిల్వలు 4 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 6,575.6 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	77,400 ▲	70,950 ▲	1,02,000 ▲
ముంబై	75,623 ▲	69,271 ▲	89,963 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

12వ తేదీ			
హైదరాబాద్	510	విజయవాడ	525
వరంగల్	512	గోదావరి	525
చిత్తూరు	538	విశాఖపట్నం	525
		దజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	విజయవాడ	125
వరంగల్	114	గుంటూరు	125
కరీంనగర్	114	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	126
కర్నూలు	114	నెల్లూరు	126
విశాఖపట్నం	120	అనంతపురం	126
గోదావరి	125		

పారిశ్రామికం నేలచూపు

న్యూఢిల్లీ: సుమారు రెండు సంవత్సరాల అనంతరం దేశంలో పారిశ్రామికోత్పత్తి ఆగస్టు నెలలో తొలిసారిగా ప్రతికూల వృద్ధిలో ప్రవేశించింది. మైనింగ్, విద్యుదుత్పత్తి రంగాల ఉత్పత్తి క్షీణత కారణంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గత ఏడాది ఆగస్టుతో పోల్చితే మైనస్ 0.1 శాతానికి దిగజారింది. జూలై నెల పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటును కూడా 4.8 శాతం నుంచి 4.7 శాతానికి కుదించారు. గత ఏడాది ఆగస్టులో ఐఐపీ వృద్ధి రేటు 10.9 శాతం ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 4.2 శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 6.2 శాతంగా ఉంది. ఈ ఆగస్టులో మైనింగ్ రంగం మైనస్ 4.3 శాతం, తయారీ రంగం 0.1 శాతం, విద్యుత్ రంగం మైనస్ 3.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2022 అక్టోబరులో నమోదైన 4.1 శాతం ప్రతికూల వృద్ధి తర్వాత ఐఐపీ నెగిటివ్ జోన్‌లోకి రావడం ఇదే ప్రథమం.

అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో మార్కెట్

ముంబై: పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడడానికి ముందు ఇన్వెస్టర్లలో నెలకొన్న అప్రమత్తత, అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. కొద్ది రోజులుగా విదేశీ నిధులు తరలిపోతూ ఉండడం, రూపాయి బలహీనత, ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్షియల్ విభాగాల షేర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలు సాగించారు. అయితే మెటల్ విభాగం షేర్లలో జోరుగా కొనుగోళ్లు సాగడంతో నష్టాలు కొంత మేరకు పరిమితం అయ్యాయి. మొత్తం మీద ఆటుపోట్లతో సాగిన పయనంలో సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81381.36 వద్ద ముగియగా నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 వద్ద ముగిసింది. మార్కెట్‌ను ఉత్తేజపరిచే వార్తలేవీ లేకపోవడం వల్ల ట్రేడింగ్ పూర్తిగా సైడ్‌వేస్ ధోరణిలో సాగిందని విశ్లేషకులంటున్నారు.

ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్‌పై సెబీ దర్యాప్తు: ఎస్ఎంఈ విభాగంలోని ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ షేర్ల లిస్టింగ్‌ను నిలిపివేయాలని బీఎస్ఈని సెబీ ఆదేశించింది. ఐపీఓకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తులో సంస్థ చేసినట్టు చెబుతున్న తప్పుడు ప్రకటనలపై సవివరమైన దర్యాప్తు చేపట్టాలని సెబీ నిర్ణయించింది. ఈ దర్యాప్తు 30 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సెబీ గడువు పెట్టింది. ఆ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన సొమ్మును వడ్డీ ఆర్జించే ఎస్క్రో ఖాతాలో భద్రపరచాలని బీఎస్ఈకి సూచించింది. ఎస్ఎంఈ వేదిక ద్వారా కంపెనీ షేర్ల లిస్టింగ్‌ను బీఎస్ఈ వాయిదా వేసిన 30 రోజుల అనంతరం సెబీ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రూ.66-70 ధరల శ్రేణిలో జారీ అయిన ఈ ఐపీఓకి 345 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.45 కోట్లు వసూలు చేయాలన్నది లక్ష్యం కాగా రూ.10,000 కోట్లకు పైబడిన బిడ్లు దాఖలయ్యాయి.

- బర్నర్స్ తయారీ కంపెనీ మయూఖ్ డీల్ ట్రేడ్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ బోర్డు ఆమోదం లభించిందని తెలిపింది. అలాగే రూ.5 ముఖ విలువతో కూడిన ప్రతి షేరును రూ.1 ముఖ విలువతో కూడిన ఐదు షేర్లుగా విభజించేందుకు కూడా బోర్డు ఆమోదం లభించిందని వెల్లడించింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

ముంబై: ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ కుదేలవుతోంది. శుక్రవారం మరో 12 పైసలు నష్టపోయి రూ.84.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం ఉదయం గురువారంతో పోలిస్తే ఒక పైసా నష్టంతో రూ.83.97 వద్ద కొద్దిగా మెరుగ్గానే ప్రారంభమైనా ఇంట్రాడేలో రూ.83.96-84.10 మధ్య ట్రేడైంది. చివరికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.84.10 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మండుతున్న చమురు ధర ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

టయోటా కిర్లోస్కర్ కొత్త అర్బన్ క్రూయిజర్ హైరైడర్



బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ను విడుదల చేసింది. ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్మార్ట్‌నెస్, మరింత కంఫర్ట్‌తో దీన్ని తీసుకువచ్చింది. జీ, వీ వేరియంట్స్‌తో హైబ్రిడ్, నియో డ్రైవ్ పవర్‌ట్రెయిన్స్‌తో ఇది అందుబాటులో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న టయోటా డీలర్‌షిప్ కేంద్రాల్లో సమగ్ర ప్యాకేజీతో ఈ అర్బన్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుందని టీకేఎం వెల్లడించింది.

- జేఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (జేఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్).. ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఇందులో భాగంగా ఏలూరులో కంపెనీ కొత్త శాఖను ప్రారంభించింది. జేఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్‌కు రాష్ట్రంలో ఇది 10వ శాఖ. ఈ కొత్త శాఖ ఏర్పాటుతో దేశవ్యాప్తంగా మొత్తం బ్రాంచీల సంఖ్య 126కి చేరింది.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ అల్ట్రావయొలెట్.. ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తొలి యూవీ స్పేస్ స్టేషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌లో 10.3 కిలోవాట్ ఎస్ఆర్‌బీ7 లిథియం అయాన్ బ్యాటరీతో కూడిన ఎఫ్77 మాక్ 2 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అందుబాటులో ఉంటాయి.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ వారివో మోటార్ ఇండియా.. బ్యాటరీ స్మార్ట్‌తో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా బీ2బీ ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని బ్యాటరీ స్మార్ట్ అందించనుంది. వచ్చే ఏడాది చివరి నాటికి బీ2బీ విభాగంలో 20 వేల స్కూటర్లను విక్రయించాలని వారివో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీ స్వాపింగ్ సేవలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వారివో భావిస్తోంది.



టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా విధుల్లో చేరాడు. శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలోనే మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టును అందించాడు. రాష్ట్ర కేబినెట్ తీర్మానం మేరకు నిబంధనలను సడలించి, ప్రత్యేక జీఓ విడుదల చేసి సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.



ఆస్ట్రేలియా హ్యాట్రిక్

9 వికెట్లతో పాకిస్థాన్‌పై గెలుపు
మహిళల టీ20 వరల్డ్ కప్

దుబాయ్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్‌లో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తద్వారా గ్రూప్ టాపర్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంతో సెమీఫైనల్ స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. మొదట పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. అలియా రియాజ్ (26), సిద్రా అమీన్ (12), ఇరామ్ జావెద్ (12) మోస్తరుగా ఆడారు. గార్డెనర్ నాలుగు, సదర్లాండ్, వేరామ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 11 ఓవర్లలో 83/1 స్కోరుతో ఛేదించింది. కెప్టెన్ హీలీ (37 రిటైర్డ్ హర్ట్), ఎలీస్ పెర్రీ (22 నాటౌట్) మెరిశారు. గార్డెనర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఢీకొననుంది.

సంక్షిప్త స్కోర్లు: పాకిస్థాన్: 19.5 ఓవర్లలో 82 ఆలౌట్ (అలియా రియాజ్ 26, సిద్రా అమిన్ 12, ఇరామ్ జావెద్ 12, గార్డెనర్ 4/21, సదర్లాండ్ 2/15, వేరామ్ 2/16); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22 నాటౌట్, గార్డెనర్ 7 నాటౌట్, సాదియా ఇక్బాల్ 1/17).

ఫైనల్లో అలాస్కన్‌తో త్రివేణి ఢీ

లండన్: గ్లోబల్ చెస్ లీగ్ ఫైనల్లో టేబుల్ టాపర్ పీబీజీ అలాస్కన్ నైట్స్‌తో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనుంది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో త్రివేణి 9-7తో ఆల్పైన్ ఎస్జీ పైపర్స్‌పై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో అలాస్కన్ నైట్స్ 14-5తో అమెరికన్ గ్యాంబిట్స్‌పై, గ్యాంజీస్ గ్రాండ్‌మాస్టర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గాయి. లీగ్ దశ ముగిసేసరికి అలాస్కన్ 114 పాయింట్లతో టాప్‌లో నిలవగా, త్రివేణి 99 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. శనివారం ఫైనల్ జరగనుంది.

మ్యాచ్ రా. 7 గం.నుంచి స్పోర్ట్స్ 18లో...

టార్గెట్.. క్లీన్‌స్వీప్



ఉప్పల్ మైదానంలో పిచ్‌ని పరిశీలిస్తున్న కెప్టెన్ సూర్యకుమార్

టీమిండియాలో మార్పులు ?
బంగ్లాతో నేడు ఆఖరి టీ20
ఉప్పల్ వేదికగా పోరు

హైదరాబాద్: తొలి రెండు టీ20ల్లో ఏకపక్ష విజయాలు సాధించిన భారత్..బంగ్లాదేశ్‌తో ఆఖరి మ్యాచ్‌లోనూ ఆ జోరు కొనసాగించడం ద్వారా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది. రెండు జట్ల మధ్య మూడో, చివరి మ్యాచ్ శనివారం ఇక్కడ జరగనుంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో గెలుపొంది వెటరన్ మహ్మదుల్లాకు విజయంతో వీడ్కోలునివ్వాలని బంగ్లాదేశ్ పట్టుదలగా ఉంది. సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే సొంతం చేసుకున్న నేపథ్యంలో రిజర్వ్ ఆటగాళ్లను పరిశీలించే అవకాశముంది. దాంతో లెగ్‌స్పిన్నర్ రవి బిష్ణోయ్, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాల్లో ఒకరిద్దరికి స్థానం దక్కవచ్చు. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అంచనాలను అందుకోలేకపోయారు. మొదటి టీ20లో ఇద్దరూ తక్కువ స్కోర్లకే అవుట్‌కాగా..ఢిల్లీ మ్యాచ్‌లో చక్కటి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. ఇక..తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్‌పై మరోసారి అందరి దృష్టి నిలిచింది. రెండో టీ20లో బంగ్లాదేశ్ బౌలర్లను ఎడాపెడా బాదేసిన నితీశ్..బౌలింగ్‌లోనూ రాణించి రెండు వికెట్లు పడగొట్టాడు. సుదీర్ఘకాలం తర్వాత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండు మ్యాచ్‌ల్లోనూ సత్తా చాటాడు. స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్ 150 కి.మీ.లకుపైగా వేగంతో ఆకట్టుకున్నాడు. 38 ఏళ్ల బంగ్లా వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా ఆఖరి టీ20 మ్యాచ్ ఆడబోతున్నాడు. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లంతా విఫలమైన వేళ..మహ్మదుల్లా (41)నే చెప్పుకోతగ్గ స్కోరు చేయడం గమనార్హం. మరి..విజయంతో అతడికి వీడ్కోలు పలకాలంటే బంగ్లాదేశ్ బ్యాటర్లతోపాటు బౌలర్లు అద్భుతంగా రాణించక తప్పదు.



షంటో

జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, రింకూ సింగ్, హార్దిక్, పరాగ్, సుందర్, వరుణ్/బిష్ణోయ్, అర్ష్‌దీప్, మయాంక్ యాదవ్/హర్షిత్.

బంగ్లాదేశ్: షంటో (కెప్టెన్), పర్వేజ్, లిట్టన్ (కీపర్), తౌహిద్, మహ్మదుల్లా, మెహిదీహసన్, మెహిదీహసన్ మిరాజ్, రిషద్, టస్కిన్, తన్జిమ్ సకీబ్, ముస్తాఫిజుర్

పిచ్: ఈ పిచ్‌పై 2024 ఐపీఎల్‌లో మూడు జట్లు తొలుత బ్యాటింగ్ చేసి 200లకుపైగా పరుగులు చేసి గెలుపొందాయి. అంటే..పరుగుల వరద ఖాయమన్నమాట.

వాతావరణం..

గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో సాయంత్రం వేళ వర్షం కురుస్తోంది. శుక్రవారం కూడా భారీ వర్షం కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పాల్సి వచ్చింది. దాంతో బంగ్లాదేశ్ జట్టు ప్రాక్టీస్‌కు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం వర్షం కురిసే అవకాశం 40 శాతం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే మ్యాచ్ సమయంలో వర్షానికి లేకపోయినా, ఆకాశం మేఘావృతమై ఉంటుందని సమాచారం.

స్పోర్ట్స్

మహిళల వరల్డ్‌కప్‌లో నేడు

న్యూజిలాండ్ X శ్రీలంక	మ. 3.30
బంగ్లాదేశ్ X దక్షిణాఫ్రికా	రా. 7.30

కివీస్‌తో టెస్టులకు రోహిత్ సేన ఇదే..

రిజర్వ్ ఆటగాడిగా నితీశ్



ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఈ జట్టుకు బుమ్రాను వైస్‌కెప్టెన్‌గా నియమించారు. ఈనెల 16న బెంగళూరులో జరిగే తొలి టెస్టుతో ఈ సిరీస్ ఆరంభమవనుంది.

జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్),బుమ్రా (వైస్ కెప్టెన్)యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫ్‌రాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్‌దీప్; **రిజర్వ్ ప్లేయర్లు:** నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ

సెమీస్‌లో రష్మిక

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ మైసూర్ ఓపెన్‌లో హైదరాబాద్ అమ్మాయి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లో ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో శ్రీవల్లి 6-2, 6-2తో భారత్‌కే చెందిన ఆకాంక్షపై నెగ్గి టైటిల్‌కు చేరువైంది. అంతకుముందు జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రష్మిక 6-1, 6-3తో తనీషా కశ్యప్‌పై గెలుపొందింది.

చెలరేగిన ఆంధ్ర బౌలర్లు

విదర్భ 118 ఆలౌట్



శశికాంత్ (3/31)

నాగ్‌పూర్: ఆంధ్ర పేస్ బౌలర్లు చెలరేగడంతో రంజీ సీజన్ తొలి మ్యాచ్‌లో విదర్భ జట్టు కుప్పకూలింది. సొంతగడ్డపై శుక్రవారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన విదర్భ.. పిచ్‌ని సరిగా అంచనా వేయలేక తొలి ఇన్నింగ్స్‌లో 38.5 ఓవర్లలో కేవలం 118 పరుగులకే ఆలౌటైంది. అక్షయ్ వాడ్కర్ (46 నాటౌట్) మినహా అందరూ విఫలమయ్యారు. ఆంధ్ర పేసర్లు శశికాంత్ (3/31), స్టీఫెన్ (2/43), సత్యనారాయణ రాజు (2/26)తోపాటు స్పిన్నర్ లలిత్ మోహన్ (2/18) అదరగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన ఆంధ్ర జట్టు 33 ఓవర్లలో వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది. అభిషేక్ రెడ్డి (62 నాటౌట్), షేక్ రషీద్ (49 నాటౌట్) క్రీజులో ఉన్నారు. హనుమ విహారి (1) విఫలమయ్యాడు.

పాక్‌కు ఘోర పరాభవం

ఇన్నింగ్స్ తేడాతో ఇంగ్లండ్ విజయం



జాక్ లీచ్ (4/30)

ముల్తాన్: టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఘోర పరాజయాన్ని పాకిస్థాన్ జట్టు మూటగట్టుకుంది. శుక్రవారం ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లండ్ జట్టు ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్ 220 పరుగులకు ఆలౌటైంది. 11వ నెంబర్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. సల్మాన్ ఆగా (63), ఆమెర్ జమాల్ (55 నాటౌట్) రాణించారు. ఐదోరోజు పతనమైన మూడు వికెట్లనూ జాక్ లీచ్ సాధించాడు. మొత్తంగా లీచ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. కాగా 147 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మొదటి ఇన్నింగ్స్‌లో 500కుపైగా పరుగులు సాధించి..ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన తొలి జట్టుగా పాక్ అపఖ్యాతిని మూటగట్టుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాక్ 556, ఇంగ్లండ్ 7 వికెట్లకు 823 (డిక్లేర్డ్) పరుగులు చేశాయి. కాగా 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ పాకిస్థాన్ జట్టుకు సొంతగడ్డపై విజయం దక్కలేదు. అప్పటినుంచి 11 టెస్టులాడి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at "Aamoda Press", Etcherla Village, , Etcherla Mandal, Srikakulam Dist., A.P.,Pin 532410., Tel. No. 08942-281993, Tele./Fax : 08942-281996, Editor : K.Srinivas,
RNI No. APTEL/2004/11741, Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.